స్మార్ట్‌సిటీ పనులను వేగంగా పూర్తి చేయాలి

• అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

కార్పొరేషన్, జనవరి 27: కరీంనగర్ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన పనులన్నింటినీ వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్మార్ట్‌సిటీ పనులపై మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్‌సిటీలో భాగంగా ఇదివరకే ప్రారంభించిన పనుల్లో పురోగతిలో, టెండర్ దశలో, ప్రారంభంలోనే ఉన్నవాటి వివరాలతో జాబితాను రూపొందించి అందించాలని సూచించారు. ప్రాధాన్యాన్ని బట్టి పనులను త్వరగా పూర్తి చేసేలా చూడాలని తెలిపారు. ఏవైనా తప్పులు ఉంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో కమిషనర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రఫుల్ దేశాయ్

ఓటరు జాబితాను రూపొందించాలి

కలెక్టరేట్, జనవరి 27: పార్లమెంటు ఎన్నికల కోసం రూపొందిస్తున్న తుది ఓటరు జాబితా కచ్చితత్వంతో ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ బీఎల్‌వోలకు సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశమందిరంలో చొప్పదండి నియోజకవర్గ బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా తుది ఓటరు జాబితాను సిద్ధం చేయడంలో బీఎల్‌వోలదే కీలకపాత్ర అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపులు, విద్యుత్ సౌకర్యం, ఇతర మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలన్నారు. ఓటరు జాబితాలో సవరణలు గుర్తిస్తే వెంటనే సరిచేయాలని, హోం ఓటింగ్ కోసం దివ్యాంగులు, వయోవృద్ధుల వివరాలు సేకరించుకుని సిద్ధంగా ఉండాలన్నారు.

ఓటింగ్ శాతం పెంచేందుకే స్వీప్ సదస్సులు

• ఏప్రిల్ 15 వరకు బూత్‌స్థాయి సమావేశాలు
• కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, జనవరి 27: పార్లమెంటు ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకే స్వీప్ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఇందుకోసం రాష్ట్ర ఎన్నికల సంఘం స్వీప్ యాక్టివిటీ క్యాలెండర్ 2024ను రూపొందించిందని శనివారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈనెల 26 నుంచి మూడు నెలల పాటు జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్వీప్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. ఈనెల 27 నుంచి ఏప్రిల్ 15 వరకు బూత్‌స్థాయి సమావేశాలు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పని చేస్తున్న వారితో పాటు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్, గెటెడ్ కమ్యూనిటీలు, యువకులు, మహిళలు, థర్డ్‌జండర్లు, పీడబ్ల్యూడీ, సీనియర్ సిటిజన్లు, ఇతరులతో సమావేశాల కోసం షెడ్యూల్ రూపొందించేందుకు ప్రత్యేకాధికారులను నియమించినట్లు వివరించారు. ఫిబ్రవరి 5 వరకు గ్రామసభలు, మార్చి 15 వరకు మున్సిపాల్టీలు, మండల కేంద్రాల్లో గేటెడ్ కమ్యూనిటీ ఓటరు నమోదు కార్యక్రమాలు, ఫిబ్రవరి 8న మండల కేంద్రాల్లో, 16న మున్సిపాల్టీల్లో 2కే రన్, 23న అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో బైక్ ర్యాలీ, 29న కైట్ ఫెస్టివల్, ఫిబ్రవరి 6 నుంచి 29వరకు స్వయం సహాయక సంఘాల సమావేశాలు, మార్చి 5న మండల కేంద్రాల్లో, 13న మున్సిపాల్టీల్లో రంగోలి పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పట్టణాభివృద్ధికి సహకరించాలి

హుజూరాబాద్‌టౌన్, జనవరి27: పట్టణాభివృద్ధికి బల్దియా పెద్దపీట వేస్తున్నదని, దీనికి పాలకవర్గ సభ్యులు, అధికారులందరూ సహకరించాలని హుజూరాబాద్ పురపాలక సంఘం చైర్‌పర్సన్ గందె రాధిక కోరారు. శనివారం పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. మొత్తం 38 అంశాలను ఎజెండాలో పెట్టగా, 37 అంశాలకు పాలకవర్గం ఆమోదం తెలిపినట్లు చైర్‌పర్సన్ వెల్లడించారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, కమిషనర్ ఎస్ సమ్మయ్య, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలకు సంసిద్ధులు కావాలి

హుజూరాబాద్ టౌన్, జనవరి 27: విద్యార్థులు ఏకాగ్రతతో చదివి పరీక్షలకు సంసిద్ధులు కావాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ సతానియల్ సూచించారు. శనివారం పట్టణంలోని ఎస్సీ వసతి గృహంలో పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. ప్రేరణ, శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. షెడ్యూల్డ్ క్యాస్ట్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ తిరుపతినాయక్, విషయ నిపుణులు విద్యార్థులకు ప్రేరణ కలిగించారు.

కాలువలపై హద్దులు ఏర్పాటు చేయాలి

కార్పొరేషన్, జనవరి 27: రేకుర్తిలోని ఎస్ఆర్ఎస్‌పీ కెనాల్ డీ 93, 94 స్థలాలకు సంబంధించి పూర్తి స్థాయిలో సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని 18వ డివిజన్ కార్పొరేటర్ సుధగోని మాధవీ కృష్ణాగౌడ్ శనివారం అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఆర్డీవో మహేశ్వర్, నగర కమిషనర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించారు. కాలువకు ఇరువైపులా నగరపాలక సంస్థ నిధుల నుంచి రోడ్డు నిర్మాణం చేసి చెట్లను పెంచుతున్నామని పేర్కొన్నారు. కాగా ఈ స్థలం కబ్జా అవుతున్నదని కొందరు దష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సర్వే చేసి హద్దులు నిర్ణయించి ఎస్ఆర్ఎస్‌పీ స్థలాలను కాపాడాలని కోరారు.

ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న కార్పొరేటర్ మాధవి

రామానుజ జీయర్‌స్వామికి భక్తుల స్వాగతం

కమాన్‌చౌరస్తా, జనవరి 27: వేదభవనంలో ఆదివారం ఉదయం జరిగే గోదారంగనాథ కల్యాణంలో పాల్గొనేందుకు త్రిదండి అహోబిల రామానుజ జీయర్‌స్వామి శనివారం రాత్రి నగరానికి చేరుకున్నారు. రాజమండ్రి నుంచి నేరుగా వేదభవనం చేరుకున్న స్వామిజీకి వికాసతరంగిణి, జెట్ కార్యకర్తలు, భక్తులు, వేదవిద్యార్థులు స్వాగతం పలికారు.

రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

తెలంగాణచౌక్, జనవరి 27: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మోహర్ నగర్ వివేకానంద కాలనీలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు ఆర్‌బీవీఆర్‌ఆర్ సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షురాలు రాణిరెడ్డి, సంగీతారెడ్డి బహుమతులు అందజేశారు.

'లెనిన్ స్ఫూర్తితో ఉద్యమిద్దాం'

తెలంగాణచౌక్, జనవరి 27: విప్లవ ఉద్యమాల కాంతి శిఖరం లెనిన్ స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూర వాసుదేవారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో (ముకుందలాల్ మిశ్రా) భవనంలో శనివారం నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. మారిన కాలానికి అనుగుణంగా ఆధునీకరించిన గొప్ప తత్వవేత్త కామ్రేడ్ లెనిన్ అన్నారు.

క్రీడాస్ఫూర్తిని అలవరుచుకోవాలి

• రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉండాలి.. శత్రువులుగా ఉండద్దు
• కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్
• కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ టోర్నీ ప్రారంభం

కొత్తపల్లి, జనవరి 27: రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉండాలి కానీ, శత్రువులుగా ఉండొద్దని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ సూచించారు. క్రీడల్లో గెలుపోటములను క్రీడాస్ఫూర్తితో తీసుకోవాలని, అలాగే రాజకీయ నాయకులు సైతం క్రీడాస్ఫూర్తిని అలవరుచుకోవాలని నిర్దేశం చేశారు. కరీంనగర్ లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో కరీంనగర్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ కప్-2024 బాడ్మింటన్ చాంపియన్‌షిప్ ఇంటర్ క్లబ్ ఇన్విటేషన్ టోర్నీని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో క్రీడాకారుల సంక్షేమానికి పెద్దపీట వేశామన్నారు. తాను ఎంపీగా కేంద్రంతో పోరాడి ₹7 కోట్లతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌ను మంజూరు చేయించి పూర్తిచేయించానని చెప్పారు. అనంతరం వినోద్‌కుమార్‌ను బాడ్మింటన్ క్రీడాకారులు ఘనంగా సత్కరించారు. ఈ టోర్నీలో కరీంనగర్, ఖమ్మం, వరంగల్, హైదరాబాద్, జగిత్యాల జిల్లాల నుంచి టీంలు పాల్గొంటున్నాయి. కార్యక్రమంలో బాడ్మింటన్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ జితేందర్‌రెడ్డి, ఏఎస్పీ వెంకట్రావు, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గుప్తా, శంకరపట్నం జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, సినీ నటుడు ప్రభాస్ శ్రీను, శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ రమేశ్‌రెడ్డి, డీఎస్పీ సురేందర్, రామ్మోహన్ పాల్గొన్నారు.

బాడ్మింటన్ టోర్నీని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

కొత్తపల్లి, జనవరి 27: ఛత్తీస్‌గఢ్‌లోని కోర్బాలో ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు జరుగనున్న 67వ జాతీయస్థాయి పాఠశాలల అండర్-14 బేస్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలకు కరీంనగర్‌లోని మానేరు విద్యా సంస్థలకు చెందిన విద్యార్థి అక్షయ్ కార్తీక్ ఎంపికైనట్లు పీఈటీ సిలివేరి మహేందర్ తెలిపారు. ఇటీవల తొర్రూర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో అద్వితీయ ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు అర్హత సాధించాడు. అక్షయ్ కార్తీక్‌ను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, ప్రిన్సిపాల్ సరితారెడ్డి, పీఈటీలు మహేందర్, జహేద, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న అనంతరెడ్డి

ఉద్యమకారులను ఆదుకుంటాం

• ఎఫ్ఐఆర్ లేకున్నా బైండోవర్ అయిన వారికి గుర్తింపు
• మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

తెలంగాణచౌక్,జనవరి27: తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రజాపాలన దరఖాస్తులో ఎఫ్ఐఆర్ కాపీలను పొందుపరచాలని నిర్దేశించామని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఎఫ్ఐఆర్ లేకున్నా ఉద్యమానికి సంబంధించిన ఆధారాలతో బైండోవర్ అయిన వారిని కూడా ఉద్యమకారులుగా గుర్తిస్తామన్నారు. దీనిపై సీఎం రేవంత్‌తో మాట్లాడతానని హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమకారులను అన్ని విధాల ఆదుకుంటామని చెప్పారు. శనివారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యర్యంలో మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ పజా ప్రభుత్వంలో ప్రతి ఉద్యమకారుడికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. 250 గజాల స్థలంతో పాటు ఇండ్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఫోరం జిల్లా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్,జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి పాల్గొన్నారు.

నేడు నారాయణపూర్‌కు ఎల్లంపల్లి జలాలు

గంగాధర, జనవరి 27: నారాయణపూర్ రిజర్వాయర్‌కు ఆదివారం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మారం మండలం నందిమేడారం వద్ద మరమ్మతు పనులు పూర్తి కావడంతో నీటి విడుదలకు మార్గం సుగమం అయినట్లు పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని రైతులు ఆందోళన చెందవద్దని, చివరి మడి వరకు సాగునీరు అందిస్తామని తెలిపారు.

చైర్మన్‌ను సన్మానించిన బీఆర్ఎస్వీ నాయకులు


మున్సిపల్ చైర్మన్‌తో బీఆర్ఎస్వీ నాయకులు

జమ్మికుంట, జనవరి 27: మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావుపై పెట్టిన అవిశ్వాసం వీగిపోవడాన్ని హర్షిస్తూ.. బీఆర్ఎస్వీ నాయకులు శనివారం చైర్మన్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపి సన్మానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, మున్సిపల్‌ను మరింత అభివృద్ధి చేస్తూ ముందుకు సాగాలని కోరారు. అనంతరం సయ్యద్ తాజ్‌బాబా(నాగపూర్) 163వ జయంతిని ఎస్ఎం ఐవిజన్ ఆప్టికల్స్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా చైర్మన్ హాజరయ్యారు. కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న-కోటి, పీఏసీఎస్ చైర్మన్ సంపత్, మండల కోఆప్షన్ మాజీ సభ్యులు సయ్యద్ అంకుశావలీ, సయ్యద్ సమీర్, కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

'కాకతీయ' విద్యార్థుల వీడ్కోలు సమావేశం

విద్యార్థినికి బహుమతి అందిస్తున్న చైర్మన్ సుధాకర్‌రావు

జమ్మికుంట, జనవరి27: పట్టణంలోని కాకతీయ జూనియర్ కాలేజీ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు, ప్రథమ సంవత్సర విద్యార్థులు శనివారం స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో హంగామా చేశారు. ఇంటర్ పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కాకతీయ విద్యా సంస్థల చైర్మన్ అవిర్నేని సుధాకర్‌రావు బహుమతులు అందించారు. కాలేజీ ప్రిన్సిపాల్ రవిబాబు, డైరెక్టర్ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

ప్రశాంతంగా జేఈఈ మెయిన్స్

తిమ్మాపూర్, జనవరి27: జిల్లా వ్యాప్తంగా జేఈఈ మెయిన్స్ పరీక్షలు శనివారం ఉదయం, సాయంత్రం రెండు విడుతల్లో ప్రశాంతంగా జరిగాయి. తిమ్మాపూర్‌లోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కాలేజీ, వాగేశ్వరి కళాశాలలోని డిజిటల్ అయాన్ జోన్, కరీంనగర్‌లో అల్ఫోర్స్ డిగ్రీ, పీజీ కాలేజీ, వివేకానంద పీజీ కాలేజీ, వాణినికేతన్ డిగ్రీ, పీజీ కాలేజీలో కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 1309 మంది విద్యార్థులకు గాను ఉదయం షిఫ్ట్‌లో 1297 మంది, మధ్యాహ్నం 1301 మంది పరీక్ష రాసినట్లు పరీక్షల కో ఆర్డినేటర్ డాక్టర్ లలితా కుమారి తెలిపారు. పలు కేంద్రాలను ఆమెతో పాటు పలువురు అధికారులు పరిశీలించారు.

కబడ్డీ పోటీలకు పారమిత విద్యార్థి

విద్యార్థిని అభినందిస్తున్న పారమిత నిర్వాహకులు

కొత్తపల్లి, జనవరి 27: కడప జిల్లాలోని రాయ్‌పూర్‌లో ఈనెల 28 నుంచి 31 వరకు జరిగే 67వ జాతీయ స్థాయి ఎస్జీఎఫ్ కబడ్డీ పోటీలకు పారమిత పాఠశాలకు చెందిన విద్యార్థి ఆర్ఎ కృతిక శ్రీ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు బాలాజీ పేర్కొన్నారు. ఇటీవల జనగాం జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో అర్హె కృతిక అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికైంది. పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు వినోద్‌రావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్ అభినందించారు.

'ఆర్యభట్ట' గణిత చాలెంజ్ పోటీల్లో..

కమాన్‌చౌరస్తా, జనవరి 27: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) బోర్డు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే 'ఆర్యభట్ట' గణిత చాలెంజ్ పోటీల్లో ముగ్గురు పారమిత హెరిటెజ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ రితేష్ మెహతా పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులు సీహెచ్ లక్ష్మీహాసని, జి హర్షికాంత్, బి విశాల్ రెడ్డిని చైర్మన్ డాక్టర్ ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు అనుకర్‌రావు, రష్మిత, ప్రసూన, వినోదరావు, వీయూఎం ప్రసాద్, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, గైడ్ టీచర్ సంపత్ పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రసాదరావు

WANTED PROs
We are hiring PROs to endorse the real subject, the true need of students.
Salary + Incentives
Rs.40000/- Sal. : 40 Admissions
Rs.50000/- Sal. : 50 Admissions
SRI SAASTRA
JUNIOR COLLEGE, HYDERABAD
Principal : Dosada Shivani
Ph :8500003437

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME
★I, VADLURI SRILATHA, W/o. Raju, R/o. 5-89, Potlapally, Husnabad, Siddipet, T.S. have Changed My Name as BONAGIRI SRILATHA, W/o. Raju.
NT-311501

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-All

తెలుగులో ఉచిత ఖుర్‌ఆన్ కొరకు
ఫోన్ చేయండి
1800 572 3000
సమస్యలన్నిటికీ పరిష్కారం దైవసందేశం ద్వారానే సాధ్యం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

వెన్నంపల్లిలో నోబ్యాగ్‌డే

సైదాపూర్, జనవరి 27: వెన్నంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నోబ్యాగ్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. పుస్తకాలు లేకుండా పాఠశాలకు చేరుకున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు, వెన్నంపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్‌బంక్, గోదాములు, పశువైద్యశాలను చూపించారు. వాటిలో అందించే సేవలపై అవగాహన కల్పించారు.

టెస్ట్‌మ్యాచ్‌కు మోడల్ విద్యార్థులు

సైదాపూర్, జనవరి 27: సోమారం మోడల్‌స్కూల్‌కు చెందిన 11 మంది విద్యార్థులు, ముగ్గురు అధ్యాపకులు శనివారం హైదరాబాద్‌లో ఇంగ్లండ్-భారత్ టెస్ట్‌మ్యాచ్ తిలకించేందుకు వెళ్లారు. వారికి అవసరమైన టికెట్లు, ఇతర సౌకర్యాలను మంత్రి ప్రభాకర్ కల్పించినట్లు పీడీ విష్ణువర్ధన్ తెలిపారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

వీణవంక, జనవరి 27: హిమ్మత్‌నగర్‌లో కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న దుకిరె రాజు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఈ క్రమంలో అతడి పిల్లలకు అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మ్యాక వీరయ్య శనివారం రూ.5 వేలు అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు.

'కేంద్ర విధానాలపై ఉద్యమిద్దాం'

కలెక్టరేట్, జనవరి 27: దేశంలోని రైతుల అభీష్టాలకు భిన్నంగా వ్యవహరిస్తున్న, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలని, తెలంగాణ రైతు వేదిక రాష్ట్ర కార్యదర్శి తోట రాందాస్ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని మంకమ్మతోటలో గల ఆసంఘం జిల్లా కార్యాలయంలో రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ తీరుపై జిల్లా స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

చెకుముకి మండల స్థాయి పోటీలు

మానకొండూర్, జనవరి 27: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం 'చెకుముకి సైన్స్ సంబురాలు'లో భాగంగా మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ చూపిన విద్యార్థులు ఫిబ్రవరి 3న జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు డీ శ్రీనివాస్, సైన్స్ ఉపాధ్యాయులు దీపారాణి, రాజ్యలక్ష్మి, కల్యాణి, కేఏఫ్ జావిద్, జ్యోతిలక్ష్మి, రమేశ్, వేణుమాధవ్, పీడీ సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్, జనవరి 27: కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి మహేశ్ డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని ముకరంపురలోని సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా సంఘ ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్నారు. సమావేశానికి ఉమ్మడి జిల్లా నుంచి 40 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రభుత్వ సిబ్బందికి సన్మానం

హుజూరాబాద్ రూరల్, జనవరి27: తుమ్మనపల్లి సర్పంచ్ గూడూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కార్యదర్శి సుష్మ, వైద్యురాలు సిగ్మ, ఏఎన్ఎంలు వజ్ర, కవిత, ఆరోగ్య పర్యవేక్షకుడు రమేశ్, ఆశ కార్యకర్తలు, సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ నెల 31తో పంచాయతీ పాలక వర్గం పదవీ కాలం ముగుస్తుండడంతో గ్రామానికి సేవలందించిన సిబ్బందిని సన్మానించినట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యాళ్ల రాజేశ్వర్‌రెడ్డి, ఉప సర్పంచ్ రాజిరెడ్డి పాల్గొన్నారు.

'సదస్సును జయప్రదం చేయాలి'

హుజూరాబాద్ టౌన్, జనవరి27: ఈ నెల 28న ఉదయం హుజూరాబాద్‌లోని సిటీ సెంటర్ హాల్‌లో జరిగే పీవీ హుజూరాబాద్ జిల్లా సాధన సదస్సును విజయవంతం చేయాలని జిల్లా సాధన జేఏసీ కన్వీనర్ బీమోజు సదానందం, సభ్యులు విజ్ఞప్తి చేశారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో శనివారం వారు మాట్లాడుతూ, సదస్సుకు నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు తరలిరావాలని కోరారు.


గర్భిణుల సీమంతం కార్యక్రమంలో సర్పంచ్ రమేశ్ తదితరులు

మహిళల అండతోనే ఎదిగా

తిమ్మాపూర్, జనవరి27: గ్రామంలోని మహిళల అండతోనే తాను రాజకీయంగా ఎదిగానని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, నుస్తులాపూర్ సర్పంచ్ రావుల రమేశ్ స్పష్టం చేశారు. శనివారం నుస్తులాపూర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో 'రమేశన్న కానుక' కింద నుస్తులాపూర్, ఇందిరానగర్ గ్రామాలకు చెందిన 11మంది ఆడపిల్లల పేరిట రూ.5,116 ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన బాండ్ పేపర్లను చిన్నారుల తల్లిదండ్రులకు అందజేశారు. 10 మంది గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, తాను పదవిలో ఉన్నా లేకున్నా 'రమేశన్న కానుక' కొనసాగిస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీడీపీవో సబిత, ఏసీడీపీవో అరవింద, సూపర్‌వైజర్ శ్రీలత, ఉపసర్పంచ్ బేతి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కనకారావు, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, దొంత అశోక్, కనకయ్య, వార్డు సభ్యులు, ఆశ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

డైమండ్, బంగారు ఆభరణాల ఎగ్జిబిషన్ ప్రారంభం

విద్యానగర్, జనవరి 27: నగరంలోని హోటల్ శ్వేతలో రెండు రోజుల పాటు బంగారు నగల అమ్మకాల ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు సంస్థ ఏజీఎం జ్ఞానేశ్వర్ తెలిపారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో గల బంగారు, డైమండ్ నగల వ్యాపార సంస్థ వసుంధర జువెల్లర్స్ ఆధ్వర్యంలో హోటల్ శ్వేతలో శనివారం డైమండ్, బంగారు ఆభరణాల అమ్మకాలు ప్రారంభమైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఏజీఎం జ్ఞానేశ్వర్ మాట్లాడారు. 25 ఏండ్ల నుంచి వసుంధర జువెల్లర్స్ సంస్థ నాణ్యత గల బంగారు, డైమండ్ నగల అమ్మ